

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం



కేంద్ర మంత్రికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ ఈవో

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీస్వయంభూ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 15 ఆదివారం నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ని, సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరువాళ్‌లను ఆలయ అధికారులు శనివారం అధికరికంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, పొట్లపల్లి గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్, ఆలయ అర్చకులు కూడిగంటి నరసింహమూర్తి, రామక సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాలను మండలంగా ప్రకటించాలి

### గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం

**కోహెడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ శనివారం జరిగిన గ్రామసభలో ఏకగ్రీవంగా పాలకవర్గం తీర్మానం చేశారు. సర్పంచ్ అట్ల శ్రీనివాస్ అధ్యక్షతన, ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా సముద్రాలను మండలంగా ప్రకటించాలని తీర్మాణం చేయగా ఇందుకు అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. మండల కేంద్రంగా సముద్రాలను ప్రకటించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ బస్టాండ్ సమీపంలో మండల పరిధిలోకి వచ్చే గ్రామాల పేర్లతో కూడిన బోర్డును ఏర్పాటు చేశారు. త్వరలో ఈ అంశంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల్లు శ్రీనివాస్, లత, పద్మ, సతీష్, శ్రీనివాస్, విజయ, మానస, పిల్లి రజిన్వి వీరన్న, ఎల్లం, వి. శ్రీనివాస్‌తో పాటు అఖిల పక్ష నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

## ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, కౌంటింగ్ సూపర్‌వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్‌కు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని మెదక్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్ తెలిపారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి శనివారం కలెక్టరేట్‌లో రాహుల్‌రాజ్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి కౌంటింగ్ సూపర్ వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్‌కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశం పైన సంపూర్ణంగా అవగాహన పెంచుకోవాలన్నారు. శిక్షణలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్‌లను ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్‌వైజర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. నాలుగు మున్సిపాలిటీలకు కలిపి 31 కౌంటింగ్ సూపర్వైజర్స్, 62 కౌంటింగ్ అసిస్టెంట్స్‌ను నియమించుకోవడం జరిగిందని, ఒక రిటర్నింగ్ అధికారికి ఒక టేబుల్ చొప్పున నాలుగు మున్సిపాలిటీలకు 26 టేబుల్స్ ఏర్పాటుచేసి కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, సిబ్బంది అందరూ ఐడికార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు. ఉదయం 8 గంటలకల్లా మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండుదశలలో బ్యాలెట్ బాక్స్‌ల ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశలో ప్రాథమిక కౌంటింగ్, రెండవ దశలో వివరణాత్మక కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందినవారికే ఆర్వోలు ఏజెంట్లుగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తరచుగా ఎదురయ్యే వివిధ సంఘటనలను ఏ విధంగా పరిష్కరించాలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ కు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి...**

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం పరిశీలించారు. ఓటర్ జాబితాను పరిశీలించారు, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు డ్యూటీ ఆర్డర్ తో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు తీసుకుని రావాలని సూచించారు. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సిబ్బంది పనితీరుపై ఆరా...**

**మెదక్ టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లోని వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్‌ఏసీ కార్యాలయంతోపాటు డిఆర్డిఒ, సివిల్ సప్లై, సంక్షేమ శాఖ, కార్యాలయాలను పరిశీలిస్తూ అధికారులు సిబ్బంది పనితీరును ఆరా తీశారు. కార్యాలయాల్లో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ ఆ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయాలుపరిశీలనలో కలెక్టర్ వెంట డిఆర్ఓ భుజంగ రావు, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, సూపరింటెండెంట్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్

**మనూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో బిఎల్‌ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు చేపడుతున్న సర్వేను శనివారం సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. మండలంలోని 2 పోలింగ్‌స్టేషన్లను, బిఎల్ఓ ప్రొజిని, మ్యాపింగ్ పనులను సబ్ కలెక్టర్ పరిశీలించి ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, రామచందర్, ఖాజా మైనోద్దిన్, బిఎల్ఓలు సునీత, విజయలక్ష్మి, సుందర్మ పాల్గొన్నారు.

### ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్



ఓటర్ మ్యాపిండ్ ప్రక్రీయను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమా హారతి

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తిలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను శనివారం సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. 2025 ఓటరు జాబితాను 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చే ఓటర్ మ్యాపింగ్ పనులను పరిశీలించి అధికారులను ఇందుకు తగిన వివరాలను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ తప్పులు దొర్లకుండా బిఎల్ఓలు, సిబ్బంది అప్రమత్తంగా పనులు పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ఆర్ఐ హనుమంత్‌రెడ్డి, సర్పంచ్‌లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### డ్రంకెన్ డ్రైవ్ చేసిన వారికి జరిమానా, జైలుశిక్ష

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 8 మందికి రూ.71వేల జరిమానా విధించడంతో పాటు ఇద్దరికి ఒకరోజు జైలుశిక్ష విధించడం జరిగిందని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని శనివారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ జరిపి 8 మందికి జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.10వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

# ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక ఆదాయం

### వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నర్మెటలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**నంగునూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ఆయిల్ ఫామ్ పంట సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల చివరిలో లేదా వచ్చే నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. చిన్నచిన్న పనులు, క్లీనింగ్ తప్ప దాదాపు ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. నాలుగు మెగావాట్ల సామర్థ్యంతో ఆయిల్‌ఫామ్ పిప్పి వ్యర్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ పూర్తి కానుందని తెలిపారు. ఫ్యాక్టరీ పారంభంతో పాటు అక్కడే మూడురోజులపాటు రైతు మేళా నిర్వహించి, ఆయిల్‌ఫామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లు, వ్యవసాయ యాంత్రికరణ, ఆధునిక సాగు పద్ధతులపై ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, రోజుకు 120 మెట్రిక్ టన్నుల వరకు ఆయిల్ ఫామ్ గెలలను ప్రాసెస్ చేసే సామర్థం గల ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణకు వరప్రదాయంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పండిన ఆయిల్ ఫామ్ పంటను ఇక్కడ ప్రాసెస్ చేసే సామర్థం ఈ ఫ్యాక్టరీకి ఉందని చెప్పారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంతకం పెట్టానని గుర్తు చేశారు. కేవలం ఒకటిన్నర సంవత్సరాల్లోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తిచేశామని, అప్పట్లో ఆయిల్ ఫామ్ గెల ధర మెట్రిక్ టన్నుకు రూ.12,000 మాత్రమే ఉండగా, ప్రస్తుతం రూ.24,456కు పెరిగిందని, రాష్ట్రంలో నిర్ణయించే ఆయిల్ ఫామ్ గెలల ధరే దక్షిణ భారత దేశం అంతటా అమలవుతుందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో 12 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుండగా, మరో 70 లక్షల ఎకరాల్లో సాగు విస్తరించే అవకాశం ఉందన్నారు. సిద్దిపేట జిల్లాలోనే 14-15 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని, ఇతర దేశాల నుంచి లక్ష కోట్ల రూపాయల విలువైన వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, రైతులకు నష్టం కలగని ఆయిల్‌ఫామ్ పంట సాగుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఎకరాకు లక్షరూపాయలకుపైగా ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ ఫామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఉద్యానవన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎండీ యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఆయిల్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

## దేశం గర్వపడే నేత నరేంద్రమోడి

### -మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** కూట్లె రాయి తీయనోడు ఏట్లో రాయి తీస్తడట అని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి ప్రజ్ఞాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈటల రాజేందర్ మాట్లాడారు. ఆపదలో ఆదుకునే దేశం భారతదేశమేనని, నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ప్రధాని నరేంద్రమోడి లేకపోతే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల కరువు ఉండేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నయా పైసా అభివృద్ధి చేయలేదన్నారు. కనీసం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపిని రాష్ట్రంలో ప్రజలు ఆదరిస్తున్నారని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అత్యధికంగా బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. గజ్వేల్ పట్టణాన్ని అమృత సిటీ కిందికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కప్పర ప్రసాద్‌రావు, జశ్వంత్‌రెడ్డి, 4వ వార్డు బిజెపి అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్, 5వ వార్డు బిజెపి అభ్యర్థి సల్ల అన్నపూర్ణ శ్రీనివాస్, 6వ వార్డు అభ్యర్థి పేర్ల మహేశ్వరి శ్రీనివాస్‌తో పాటు మనోహర్‌యాదవ్, డాక్టర్ ఎల్లేశం పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలి

### సిపి రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** బహిరంగప్రదేశాల్లో మద్యం తాగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సీపీ సాధన రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం జరిమానా మాత్రమే విధించేవారని ఇకపై ఈ పెట్టి కేసుల్లో జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించడం గొడవలు చేయడం లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కుసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఎక్కడైనా బహిరంగ మద్యంపానం సేవిస్తే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

### ధూళిమిట్ట, మద్దూరు మండలాల్లో పెద్దపులి సంచారం

**ధూళిమిట్ట, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట,మద్దూరు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో పెద్ద పులి సంచరించినట్లు అటవిశాఖ అధికారులు తెలిపారు.శనివారం లద్నూరు, అమ్మపురం గ్రామాల్లో లేగదూడలపై దాడిచేసి చంపేయడంతో రైతులు అధికారులకు సమాచారం అందించారు. దీంతో డీఎఫ్‌వో పద్మజరాణి,ఎఫ్ఆర్‌వో సిద్దార్థరెడ్డి,డిప్యూటి రేంజ్ ఆఫీసర్ లింగమూర్తి,చేర్యాల బీట్ ఆఫీసర్ రాముడుతో పాటు రిస్క్యూటీంతో సంఘటన స్థలానికి చేరుకుని పులిజాడను వెతుకుతున్నట్లు తెలిపారు.లద్నూరులో ఒక లేగదూడ, నర్మెట మండలంలోని అమ్మపురం గ్రామంలో రెండు లేగదూడలను చంపి అక్కడి నుండి ఉప్పరోనిగడ్డ,కూటిగల్=బైరాన్‌పల్లి మధ్యలో ఉన్న వాగు పరిసరాల్లో తిరిగినట్లు పులి పాదముద్రలను గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సాయంత్రం త్వరగా ఇండ్లలోకి రావాలని పశువులను ఇండ్ల వద్దనే కట్టేసి ఉంచుకోవాలన్నారు. పులి భయంతో పంట చేలల్లో విద్యుత్ తీగలు అమర్చకూడదన్నారు.అలా చేసి పులి మరణానికి కారణం అయితే ఆ వ్యక్తులపై చట్టపరంగా చర్యలుం టాయని హెచ్చరించారు. ఎవరికైన కంటపడితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.



పెద్దపులి పాదముద్రలు




మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** పట్టణంలోని పలు వార్డుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ ఊరు ముఖం తెలవని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇక్కడికి వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నరన్నారని, హుస్నాబాద్ శాసనసభ్యుడిని అయిన తనను రారా పోరా అంటున్నారని, తను తలుచుకుంటే వారిని ఊరి పొలిమేర కూడా దాటనివ్వనన్నారు. దమ్ముంటే హుస్నాబాద్ అభివృద్ధి మీద చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిద్దిపేట, వరంగల్ ను మించి హుస్నాబాద్ అభివృద్ధి చేద్దామని ప్రణాళికతో ముందుకు పోతున్నమని, పదేళ్ల క్రితం తన హయాంలో శాతవాహన యూనివర్సిటీ వస్తే మళ్లీ పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఇంజనీరింగ్ కాలేజ్, లా కాలేజ్ వచ్చిందన్నారు. హుస్నాబాద్ కరీంనగర్ తో తల్లి పేగుతో సంబంధం ఉన్నట్టుందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి పిసిసి హోదాలో హుస్నాబాద్ ను మళ్లీ కరీంనగర్ లో కలుపుతామన్నారని, ఆ బాధ్యత తాను తీసుకుంటానన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని, కుర్చీ వేసుకొని కడతామన్న అప్పటి ముఖ్యమంత్రి పదేళ్లలో ఎందుకు కట్టలేదన్నారు. హుస్నాబాద్ ఏడాది క్రితం కు వచ్చిన వారు ఇప్పుడు వచ్చి చూస్తే ఇది మా హుస్నాబాదే నా అనేలా చేశామని, హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తను భయపడే వ్యక్తిని కాదని, తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడి వచ్చిన వ్యక్తిని అని గుర్తు చేశారు. 11వ తేదీ చేతి గుర్తు మీద ఓటు వేసి హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

## క్రీడలతో మానసికోల్లాసం : బక్కి వెంకటయ్య



మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** క్రీడలు యువకుల్లో స్నేహభావాన్ని పెంపొందించడంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. మిరుదొడ్డిలో మంజీరా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను సర్పంచ్ ఎలుముల మహేశ్వరి దేవరాజ్‌తో కలిసి మిరుదొడ్డిటౌన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్‌గౌడ్, మంజీరా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ గొట్టం భైరయ్య,ఎంపీడీవో గంగుల గణేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెద్దకుర్మ కర్ణాకర్, టీపీటీఎఫ్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు అందె రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి

**బెజ్జంకి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం జిల్లాల పునర్విభజన చేపట్టి, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా బెజ్జంకి మండలాన్ని సిద్దిపేట జిల్లాలో దొడ్డి దారిన కలిపిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. అప్పటినుంచే బెజ్జంకి మండ లాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని ప్రజలు ఆందోళన చేసినప్పటికీ ఎలాంటి ఫలితం రాలేదన్నారు. ఈ విషయాన్ని అప్పటి టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుడ్లపల్లి గ్రామంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అనేక గ్రామాల్లో ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపిస్తే బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని మాట ఇచ్చారని అయితే, ఇప్పటివరకు ఈ అంశంపై నోరు మెదపకపోవడం దురదృష్టకరమన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని బహిరంగంగా చెబుతున్నారని, కానీ బెజ్జంకి మండలం విషయంలో మానకొండూరు ఎమ్మెల్యే స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎమ్మెల్యే చొరవ తీసుకొని బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేలా చర్యలు చేపటాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న ప్రజలు

### ప్రచారానికి రాకుండా వెనుదిరిగిన మాజీ మంత్రి హరీష్‌రావు

### ఆర్అండ్ఆర్ కాలనీలో ఉద్రిక్తత



కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆపుతున్న పోలీసులు

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వహించిన బిఆర్ఎస్ ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనుకున్న స్థాయిలో ప్యాకేజీలు రాకపోవడంతో మాజీ మంత్రి హరీష్‌రావు ప్రచారానికి వస్తున్నాడనే విషయం తెలుసుకున్న ఏటిగడ్డకిష్టాపూర్‌తో పాటు పలు ముంపు గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని అడ్డుకున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 7,8,9 వార్డుల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పర్యటించిన అనంతరం ఆర్అండ్ఆర్ కాలనీకి బయల్దేరే ముందు పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై విరుచుకుపడ్డారు. ముంపు గ్రామాలకు గత ప్రభుత్వం చేసింది ఏమీలేదని, మాజీ మంత్రి హరీష్‌రావు ముంపు గ్రామాల ప్రజలను నట్టేటముంచారని పెద్దఎత్తున బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆర్అండ్ఆర్ కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నదని తెలుపడంతో ముంపు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేయకుండానే వెనుతిరిగారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య పెద్దఎత్తున తోపులాట జరగడంతో ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకున్నారు. అక్కడే ఉన్న పోలీసులు కాసేపు లాఠీచార్జ్ చేశారు. అల్లరి సద్దుమణిగేలా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగించారు. గత ప్రభుత్వంలో మల్లన్నసాగర్ ముంపు గ్రామాల బాధితులకు ప్యాకేజీలను విడుదల చేయకపోవడంతో మా గ్రామాలను ఎలా సందర్శిస్తారని బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు.బిఆర్ఎస్‌కు సంబంధించిన ప్రచార రథాలకు ఉన్న పోస్టర్లను మహిళలు చింపేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు మా కాలనీలోకి వచ్చేదిలేదని, హరీష్‌రావు గ్రామాల్లోపర్యటిస్తే జరిగే పరిణామాలకు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చేసేదేమీలేక హరీష్‌రావు వెనుతిరిగాడన్న సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు ముంపు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వంటేరు ప్రతాప్ రెడ్డితోపాటు నాయకులను అక్కడినుంచి పంపించివేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు మల్లన్న సాగర్ భూబాధితుల నుండి చుక్కెదురైంది. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో గజ్వేల్ ఏసిపి నరసింహులు పలు పోలీస్‌స్టేషన్లకు సంబంధించిన ఎస్ఐలతో చెదరగొట్టారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే రూ. 300 కోట్ల నిధులు : మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సంగారెడ్డి మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి,సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి వార్డుకు రూ. 8 కోట్ల చొప్పున రూ. 300 కోట్లతో సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానాని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శనివారం సంగారెడ్డిలోని గంజ్ మైదానంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేను ఎమ్మెల్యేగా లేకున్నా మీ పనులు చేయిస్తున్నాను.. ఇక ముందు కూడా చేపిస్తాను అని అన్నారు. రాబోయే ఎన్నికలలో నిర్మల సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందన్నారు. నేను సదాశివపేటలో మహిళకు లక్ష రూపాయలు సహాయం చేస్తే నాపై ఎన్నికల కమిషన్ కి బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారునేను రోజు పాలిచ్చే అవును కాబట్టి అలానే చేస్తా అన్నారు. సమావేశంలో టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8,9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు సత్యంగౌడ్, సునీత బాల్‌రెడ్డిలను గెలిపించాలని ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నర్సాపూర్ అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఆ పార్టీలకు ఓటు వెయ్యొద్దని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,మహిళలు తదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

**నర్సాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల్లో భాగంగా 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (కుమ్మరి) చెల్మెటి లక్ష్మినాగేష్‌కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, పట్టణ సమగ్రాభివృద్ధికి అన్నివర్గాల ప్రజలకు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో నర్సపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలూరు ధనలక్ష్మి, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్‌గుప్తా, మండల అధ్యక్షులు మల్లేశం, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. సమస్యలు పరిష్కరిస్తా

**14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సరళా ఆంజనేయులుగౌడ్**

**నర్సాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తానని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి దుర్గప్పగారి సరళ ఆంజనేయులుగౌడ్ ప్రజలను కోరారు. శనివారం ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేసి తనను 14వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకువచ్చి 14వ వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి తో పాటు వెల్దుర్తి నాయకులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన తాలుకా స్థాయి క్రీడా పోటీలు

**-ఖో-ఖోలో విజేతగా చౌటకూరు, వాలీబాల్‌లో వట్‌పల్లి**

**పుల్‌కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగూరు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు రోజులుగా కొనసాగుతున్న తాలుకా స్థాయి క్రీడలు శనివారంతో ముగిసాయి. అందోలు అసెంబ్లి నియోజకవర్గంలోని రేగోడ్, వట్‌పల్లి, అల్లాదుర్గం, టేక్మాల్, మునిపల్లి, రాయి కోడ్, పుల్‌కల్, చౌటకూరు, అందోలు మండలాలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీల్లో తలపడ్డారు. బాల బాలికలకు వేర్వేరుగా 450 మంది చొప్పున 9వందల మంది క్రీడాకారులు రెండు రోజుల పాటు సాగిన క్రీడ లను యువత ఆసక్తిగా తిలకించారు. ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ లాంటి ఆటలు నిర్వహించారు. వాలీబాల్‌లో వట్‌పల్లి మండల విద్యార్థులు, మునిపల్లి రన్నర్‌గా నిలిచారు. కబడ్డీలో అందోలు విన్నర్‌గా, చౌటకూరు రన్నర్‌గా నిలిచారు. కిక్ బాక్సింగ్‌లో పుల్‌కల్ మండలానికి గోల్డ్ మెడల్ దక్కింది. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆగమయ్య, పీఈటీలు భద్రప్ప, కృష్ణ, నాగాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్, సుభాష్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన న్యాయమూర్తి

**నర్సాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** న్యాయమూర్తి ఎం.హేమలత కృషితో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని శనివారం జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నర్సాపూర్ న్యాయమూర్తి హేమలత ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు ఈ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం లో తరగతి గదులు, వాష్‌రూమ్‌లు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన న్యాయమూర్తి ఎం హేమలత స్పందించి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ దృష్టికి తేవడంతో, లీగల్‌సర్వీస్ న్యాయమూర్తి తక్షణమే స్కూల్ భవనాన్ని పరిశీలించి విద్యార్థులకు ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని, విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం వాటిల్ల కుండా వెంటనే సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి నూతన భవన నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. విద్యార్థులు పడుతున్న ఈ సమస్య పరిష్కారానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కు సమాచారం ఇవ్వగా నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకొని నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా సంబంధిత విద్యాధికారి కి, ఆర్ అండ్ బి అధికారులకు ఇక సూచనలు ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణం పూర్తయినందున ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది., ఈ పాఠశాల భవన ప్రారంభోత్సవానికి స్థానిక విద్య అధికారి, స్కూల్ హెడ్మాస్టర్ ఆహ్వానం మేరకు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ పాఠశాల నూతన భవన నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకొని నూతన పాఠశాల భవనం నిర్మించినందుకు మండల విద్యాధికారి తారా సింగ్, స్కూల్ హెడ్మాస్టర్ సర్వేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు. న్యాయమూర్తి ఎం హేమలతకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ సర్వేశ్వర్, ఉపాధ్యాయులు, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చండీ హవనం సంపూర్ణం

**సదాశివపేట, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలోని శ్రీ కోటిబిల్వలింగేశ్వర మఠం గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్యగుట్ట 30వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 2 నుండి నిర్వహించబడుతున్నటువంటి వివిధ ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు విశేషంగా చండీ హవనము పూర్ణాహుతితో సంపూర్ణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురువర్యులు ష.బ్ర.108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి కరకమలములచే పూర్ణాహుతి యజ్ఞపురుషుడికి అందజేయడం జరిగింది. గురువర్యులు మాట్లాడుతూ విశేషంగా ఆశ్రమ ప్రాంగణంలో నిత్య చండీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ చండీ హవనం నిర్వహించడం వలన శత్రుభాధలు గ్రహ పీడ దోషములు కుటుంబంలో కలహాలు ఇవన్నీ కూడా దూరం అవుతాయని అదేవిధంగా విద్య ఉద్యోగము వ్యాపార అభివృద్ధి ఆయురారోగ్యాలు సమృద్ధిగా జగన్మాత అందజేస్తుంది కనుక లోక కళ్యాణం కొరకు అందరు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ఈ చండీ హవనం నిర్వహించినట్లు అన్నారు.అదేవిధంగా విశేషంగా ఫిబ్ర వరి 8న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఉంటుంది ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చక పురోహితులు మడివాలయ స్వామి, జంగం మహేష్ స్వామి, ఓంకార్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## మంజీర నదిలో మునిగి వ్యక్తి మృతి

**చౌటకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెండికోలు గ్రామ శివారులోని మంజీర నదిలో మునిగి సాలె శ్రీనివాస్ (34) శుక్రవారం మధ్యాహ్నం స్నానం చేస్తూ ప్రమాదావశాస్తు మృతి చెందాడు. శుక్రవారం నదిలో గల్లంతైన శ్రీనివాస్ మృతదేహం శనివారం ఉదయం లభ్యమైంది. మృతదేహానికి పోస్టుమార్టానికి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సాలె మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నల్లా విశ్వజన్ పేర్కొన్నారు.

## ట్రాక్టర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

**ములుగు, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** అదుపుతప్పి ట్రాక్టర్ పైనుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు మండలం తునికిబొల్లారం గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ మండలం శాకారం గ్రామానికి చెందిన గరుగుల రమేష్(45) అనే వ్యక్తి తన సొంత ట్రాక్టర్ మీద వ్యవసాయ పనుల నిమిత్తం బొమ్మరాజుపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా ట్రాక్టర్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపడంతో మార్గమధ్యలోని తునికిబొల్లారం గ్రామ శివారులోకి రాగానే అదుపుతప్పి ట్రాక్టర్ పైనుండి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుమారుడు బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అధిక ధరలకు యూరియా అమ్మకాలు

**-నష్టపోతున్నామని రైతులు ఆవేదన**


యూరియా బస్తాలు

**మర్పల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలకు యూరియా అమ్మకాలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర బస్తాకు 266.50కాగా, మండల కేంద్రంలోని ఆగ్రోస్ దుకాణంలో బస్తా 300 రూపాయలకు విక్రయిస్తున్నారని, ఇదేమిటి అని అడిగితే తమకు గిట్టుబాటు కావటంలేదని అందుకే అదనంగా తీసుకుంటున్నామని ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే ఊరుకోండని తెగేసి చెప్తుతున్నారని, గత్యంతరం లేక అదనపు డబ్బులు పోయినా తీసుకోవలసి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. సహకార సంఘం ద్వారా సరఫరా చేస్తున్న ఇదే యూరియా బస్తాను 270 రూపాయలకు విక్రయిస్తున్నారని రైతులు అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50కాగా, సహకార సంఘంలో అమ్మే ధర 270కాగా, ఆగ్రోలో 300 రూపాయలు ఉందని, ఈ వ్యత్యాసంతో తాము 33 రూపాయలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. సహకార సంఘం ద్వారా తమకు యూరియా అందిస్తే, బస్తాకు 33 రూపాయలు తమకు ఆదా అవుతాయని రైతులు అంటున్నారు.

**ఏఓ వివరణ...**

అధిక ధరలకు యూరియాను ఆగ్రోలో అమ్ముతున్నారని, అలా ఎందుకు అమ్ముతున్నారని ఏఓ శ్రీకాంత్‌ను వివరణ కోరగా డీలర్లకు గిట్టుబాటు కావడం లేదట, అందుకే అలా అమ్ముతున్నారని తెలిపారు.

**యాప్ కష్టాలు వర్ణనాతీతం...**

రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ముందుగా యాప్‌లో బుకింగ్ చేసుకొనేందుకు ప్రభుత్వం నిబంధనలు పెట్టడంతో గ్రామీణ ప్రాంత రైతులు, నిరక్షరాస్యులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్మార్ట్ ఫోన్లు లేనివారు యాప్ ద్వారా ఎలా బుక్ చేసుకోవాలో తెలియక పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుపోయి ఇతరుల వద్దకు వెళ్లి యూరియా బుక్‌చేయమని బతిమిలాడవలసి వస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సిఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు


సిఎం సభకు భారీగా తరలి వెళుతున్న కాంగ్రెస్ నాయకులు

**పూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా పరిధిలో శనివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు పూడూరుమండలం నుండి కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలో ఆయా గ్రామాలకు చెందిన సిఎం రేవంత్‌రెడ్డి సభకు వెళ్లే వాహనాలకు సోమన్‌గుర్తి గేటువద్ద జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, సర్పంచులు రాజు, రాంచెంద్రయ్య, కిజర్‌పాషా, సుభాష్, చిన్ననారాయణ, నాయకులు రఘురాంరెడ్డి, మోయిన్ పాల్గొన్నారు.

## మోకిలతండా సర్పంచిపై సస్పెన్షన్ వేటు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** శంకర్‌పల్లిమండలం మోకిలతండా సర్పంచి వర్థ్య శాంతమ్మపై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొంటూ ఆరునెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచి శాంతమ్మ కుమారుడు బాబునాయక్, ఆయన అనుచరులు ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యంచేసుకుంటూ, గత డిసెంబర్ 25న పంచాయతీ ఆవరణలోని ప్రహరీ, గేటు, టాయిలెట్లు, చెట్లను నరకడం, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసంచేసినట్లు పంచాయతీ అధికారి డిసెంబర్ 29న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు ధ్వంసంచేయడం, పాలనలో కుటుంబ సభ్యుల జోక్యం, చెట్లనునరకడం నేరమని చెబుతూ జనవరి 12న సర్పంచికి షోకాజ్ నోటీసు జారీచేశారు. సర్పంచి 19న సమాధానం ఇవ్వగా, పరిశీలించిన కలెక్టర్ సంతృప్తికరంగా లేకపోవడంతో ఆరునెలలపాటు ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. అప్పటివరకు ఉపసర్పంచి సభావత్ కవిత సర్పంచి విధులు నిర్వర్తించాలని స్పష్టంచేశారు.

## పరిశ్రమకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలి

**-టిసిఎస్ గ్లోబల్ హెడ్ సోమశేఖర్**


సదస్సుకు హాజరైన ఆయా కంపెనీల ప్రతినిధులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధిచేసుకోవాలని టిసిఎస్ గ్లోబల్ హెడ్ సోమశేఖర్ వంకదారి అన్నారు. పోచారండివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం శనివారం జరిగింది. అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంటు నీలిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో మేనేజ్‌మెంటు విద్యార్థుల కోసం ఇండస్ట్రీ రెడీనెస్ కెరీర్ అవకాశాలు అనే అంశంపై కెరీర్ డైడెన్స్ ప్యానెల్ చర్చను నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మేనేజ్‌మెంటు విభాగాధిపతి డాక్టర్ వి.విష్ణువందనతోపాటు మార్విన్ డిజిటల్ మార్కెటింగ్ సిఈవో ప్రభోద్ దుబ్బాక, టిసిఎస్ ప్రతినిధి మధుబాబు భీశెట్టి, మైక్రో ఎన్సూర్ సిఈవో పలాస కమలాకర్‌సాయి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనమా ప్రభంజనమా..!

**-15వ వార్డులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారం..**


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** వార్డుకు ప్రగతి వెలుగులు పంచుతానని, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ 15వ వార్డు అభ్యర్థి మరియం బేగం సాధిక్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ నేత జమ్రుద్‌ఖాన్, మాజీ కౌన్సిలర్ మహమూదాబేగం, యువ నాయకుడు సాదిక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహిళలు, యువకులతో వార్డులో భారీ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికివెళ్లి ఓటర్లనుకలిసి తమ అభ్యర్థి మరియంబేగంను చేతిగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కూడా ఎమ్మెల్యేతోపాటుగా ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని పాత జాతీయ రహదారి మీదుగా మొదలై అంబేద్కర్ కాలనీలోని పురవీధులన్నీ తిరిగి కాంగ్రెస్ నాయకులు తమ ప్రచారాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ నిర్వహించిన ఈర్యాలీకి వార్డు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. షాద్‌నగర్ 15వ వార్డులో జనం ప్రభంజనంలా తరలి వచ్చారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, జమ్రుద్‌ఖాన్, శివశంకర్‌గౌడ్, భారీ ఎత్తున కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడలో సత్తా చాటిన తేజశ్రీ యాదవ్..

**-దేశం తరపున ఆడేందుకు ఎంపిక..**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనలు**


తేజశ్రీయాదవ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పవర్ లిఫ్టింగ్ క్రీడలో జాతీయస్థాయిలో తన సత్తా చాటిన షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీ నివాసి తేజశ్రీయాదవ్ అంతర్జాతీయస్థాయిలో పోటీలకు ఎంపికయ్యారు. పట్టణానికిచెందిన నరసింహులు, మనీషా దంపతుల కుమారుడైన జె.తేజశ్రీయాదవ్ 15 ఏళ్ల జాతీయస్థాయి పవర్ లిఫ్టర్ పోటీలో గతనెల 31వ తేదీన ఢిల్లీలో జాతీయస్థాయిలో జరిగిన పోటీలకు తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించాడు. డబ్ల్యుపిసి ఎక్విప్డ్ నేషనల్స్‌లో జాతీయస్థాయి చాంపియన్‌షిప్ టైటిల్‌ను సాధించాడు. మరోవైపు డబ్ల్యుపిఎస్ఓ ఇండియా రష్యా ఛాంపియన్షిప్‌లో కూడా సత్తాచాటాడు. దీనితో ఈజిప్టులో భారతదేశం తరపున ఆడేందుకు ఎంపికయ్యాడు. రెండునెలల తర్వాత జరగబోయే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో దేశం తరపున ఆడనున్నాడు.

**ఎమ్మెల్యే సత్కారం..**

అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ఈ యువ క్రీడాకారుడిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు. దేశానికి గుర్తింపు తెచ్చే ఇలాంటి క్రీడాకారులు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# మారుస్తారా.. ఏమారుస్తారా..

**అక్కడ ఇక్కడ రెండు చోట్ల ఓట్లు..**

**ఇది ఏడో వార్డులో ఎన్నికల చిత్రం**

**షాద్‌నగర్‌లో మరో మల్కాజిగిరిగా 7వ వార్డు..**

**గతంలోనే పోలీసులకు, ఈసీకి ఫిర్యాదు చేసిన నాయకులు..**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఒక వ్యక్తికి ఒకచోట ఓటు ఉంటుంది.. ఒక్క నాయకుడిని మాత్రమే ఎన్నుకునే అవకాశం ఉంటుంది. కాని కొంతమంది రెండు చోట్ల ఓట్లను యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఒకవైపు తమ గ్రామాలలో సర్పంచులకు ఓటు వేస్తూ.. తాజాగా కౌన్సిలర్ ఎన్నికల్లో కూడా ఓటువేసేందుకు సిద్ధమవుతున్నారు. రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ పట్టణంలోని 7వ వార్డులో నెలకొన్న పరిస్థితి ఇది. మరో మల్కాజిగిరిగా చెప్పుకునే ఏడవ వార్డులో ఎక్కువ శాతం వివిధగ్రామాల నుంచి వచ్చి నివాసం ఉంటున్న వారు ఉన్నారు. వారికి రెండుచోట్ల ఓటు ఉంది అనేది ప్రధాన ఆరోపణ. ఒకసారి వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ఏడవవార్డులో ఎక్కువశాతం గ్రామీణ ప్రాంతాల నుంచి తమ పిల్లల చదువుల కోసం, ఉద్యోగాల నిమిత్తం, వ్యాపారాల నిమిత్తం వచ్చి ఉంటున్నవారు చాలామంది ఉన్నారు. తలకొండపల్లి, నిడదవెల్లి, కాకునూర్, రాయికల్, కిషన్‌నగర్, హాజిపల్లి తదితరగ్రామాల వారు ఇక్కడ నివాసం ఉంటున్నారు. అంతేకాదు పరిశ్రమల్లో పనిచేసేందుకు ఇతర రాష్ట్రాల వారు కూడా ఇక్కడ వార్డులో నివాసం ఉంటున్నారు. వీళ్ళందరికీ ఇక్కడ ఓట్లు ఉన్నాయి. అలా ఉండటంలో తప్పులేదు. కాని ఇక్కడే కాకుండా తమ తమ స్వస్థలాలలో కూడా వీరికి ఓట్లు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక వ్యక్తికి రెండుచోట్ల ఓట్లు ఉండడం ఎసి నిబంధనలరీత్యా నేరం. కాని ఈనేరం యథావిధిగా కొనసాగుతుందనేది ఆరోపణ. ఇది భళారే విచిత్రం. ఏడవ వార్డులో 3,724 మంది ఓటర్లు ఉండగా ఇందులో వందలకు పైగా ఓట్లు ఇలాంటివి ఉన్నాయి అనేది ఆరోపణ. ఈ ఆరోపణపై ఆధారాలతో సహా గతంలో నాయకులు పోలీసులకు, అధికారులకు కొందరు స్థానిక నాయకులు ఫిర్యాదు చేశారు. కానీ దీనిపై ఇప్పటిదాకా అధికారులు ఎటు తేల్చలేదు. కాగా ప్రస్తుతం ఈవార్డులో గతసర్పంచి ఎన్నికల్లో ఓటు వేసినవారే మళ్లీ ఓటువేసే అవకాశం ఉందని నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎన్నికల అధికారులు, పోలీసులు విచారణ జరిపి తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది. మరి ఈలోపల అధికారులు ఈవ్యవహారంపై స్పందిస్తారా? లేక చూసీచూడనట్లు వదిలేస్తారా? అన్నది వేచి చూడాలి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఆయా గ్రామాలకు చెందిన ఓటర్లు ఇక్కడ పేర్లు నమోదు చేసుకుని రెండోసారి ఓట్లు వేయడానికి కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారం. మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వారితోసహా అక్కడ ఓట్లు వేసినవారు చాలామందికి ఇక్కడ ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తున్నారు. ఎన్నికల్లో వీరు గనక ఓట్లు వేస్తే రభస జరిగి గొడవలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయి.

## దొంగయెన్కెపల్లిలో రేడియల్ రోడ్డు పనులకు సర్వే


సర్వే చేయిస్తున్న తహసీల్దార్ గోవిందమ్మ

**దోమ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొంగయెన్కెపల్లి గ్రామంమీదుగా రేడియల్ రోడ్డు వెళ్తున్నందున శనివారం దోమ తహసీల్దార్ గోవిందమ్మ గ్రామంలోని భూములను పరిశీలించారు. గ్రామానికిచెందిన రైతులభూముల వివరాలు అడిగి, వారిని దగ్గర ఉంచుకొని భూములను సర్వే చేయించారు. దోమ మండలంలో దొంగయెన్కెపల్లి, దోర్నాల్‌పల్లి, నాచారం, మోత్కూర్, పాలెపల్లి, అయినాపూర్, మల్లేపల్లి గ్రామాల మీదుగా రేడియల్ రోడ్డు వెళ్తున్నట్లు అధికారులు ధృవీకరించారు. గత పదిరోజుల నుండి దోర్నాల్‌పల్లి, పాలెపల్లి గ్రామాల రైతులతో భూములవివరాలు సేకరించారు. దోర్నాల్‌పల్లి గ్రామాల భూములకు సంబంధించిన వివరాలు సేకరించి రైతులకు ఇప్పటికే వికారాబాద్ జిల్లా కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పొందేందుకు ప్రభుత్వానికి నివేదికలు అందించినట్లు తహసీల్దార్ గోవిందమ్మ తెలిపారు.

## బీహార్.. యూపీ.. ఒరిస్సా భాయ్..

**-హిందీ ప్రసంగాలతో ఆకట్టుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**


అప్పికి మద్దతుగా ప్రచార నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** యూపీ భాయ్.. బీహార్ భాయ్.. ఒరిస్సా బహెన్ కాంగ్రెస్ కో ఓట్ దాలో.. అప్పికో జితావో అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి తమ హిందీప్రసంగాలతో ఎన్నికల ప్రచారంలో ఆకట్టుకున్నారు. షాద్‌నగర్ పట్టణంలోని 27వ వార్డులోనీ తిరుమలకాలనీ, వెంకటేశ్వరకాలనీలలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో యూపీ, ఒరిస్సా, బీహార్ ప్రజలు ఎక్కువగా ఉండడంతో వారిని ఓటు వేయాలని హిందీ ప్రసంగంలో కోరారు.

**అప్పిని గెలిపించండి..**

27వవార్డు అభ్యర్థి మురళిమోహన్ అప్పిని భారీమెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈప్రచారంలో మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి, బెంది సురేందర్‌రెడ్డి, అంజద్ గోరీ, శుక్రవర్ధన్‌రెడ్డి, కొమ్మగంటి జగన్‌గౌడ్, విజయరాములుగౌడ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజుగౌడ్, వార్డు ఇన్చార్జ్ సురేష్‌రెడ్డి, సర్పంచి సందీప్‌గౌడ్, సరాపు జగదీష్, యువనేత మంగా మధు, మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నవయసులోనే భద్రతపై అవగాహన అవసరం


అవగాహన కల్పిస్తున్న శశిపాల్‌రెడ్డి దృశ్యం

**చేవెళ్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** విద్యార్థులకు చిన్న వయసులోనే భద్రత అవగాహన అవసరమని సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ శశిపాల్‌రెడ్డి అన్నారు. సంస్కృతి స్కూల్‌లో విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై షీ టీమ్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు ఈసందర్భంగా శశిపాల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు.

## విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు చర్యలు

**-కరెంటు సమస్యపై ఆరా తీసిన విద్యుత్ ఎఈ శ్రీధర్**

**నందిగామ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం విద్యుత్ ఏఈ శ్రీధర్‌తో కలిసి సర్పంచి తనయుడు గోవు రవికుమార్, వార్డుసభ్యులు గ్రామంలో పర్యటించారు. ఏళ్లనాటి శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్‌స్తంభాలను మార్చడమే కాకుండా, ఇళ్లపైకి వెళ్లిన, క్రిందికి వేలాడుతున్న ప్రమాదకరవైర్లను గుర్తించి పునరుద్ధరించనున్నట్లు చెప్పారు. ఈపరిశీలనలో లైన్‌మెన్ రవికుమార్, ఉపసర్పంచి బసవరాజ్, వార్డుసభ్యులు అవినాష్, జింకల రామచంద్రయ్య, చదువుల సత్యం, ముచ్చర్ల శ్రీరాములు, నవపేట శ్రీను, కావాలి అంజయ్య, రామస్వామి, చందు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్


బిఆర్ఎస్‌లో చేరుతున్న ఇతర పార్టీల నేతలు

**పరిగి టౌన్ ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని భావించి బిఆర్ఎస్‌లో ఇతర పార్టీల నేతలు భారీగా చేరుతున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. పరిగి మున్సిపల్‌పరిధిలోని రుకుంపల్లిగ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో మాజీఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. మాజీఎమ్మెల్యే మహేష్‌రెడ్డి వారికిపార్టీకండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీఎంపిపి అరవింద్‌రావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీసర్పంచులు,పాల్గొన్నారు.

**-ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** వార్డు అభివృద్ధికి గతంలో ఎంతో చేశాం.. భవిష్యత్తులో ఇంకా చేస్తాం.. మీకు నిధులు కావాలంటే శ్రావణి రావాలి.. ఆమెను గెలిపించండి.. వార్డు అభివృద్ధిని నాకువదిలిపెట్టండి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 10వ వార్డు అభ్యర్థి నడికూడ శ్రావణికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, భీష్మ కిష్టయ్యలతోకలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జమ్రుద్‌ఖాన్, శ్రావణి, కాలనీ పెద్దలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒకే వేదిక.. ఎదురెదురుగా అధికార, ప్రతిపక్ష నేతలు


మాట్లాడుతున్న ఏసిపి సదానందం

## చేర్యాలలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**చేర్యాల, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** ప్రజల భద్రతకు భరోసా కల్పించడం, ఎన్నికల నియమాలను పటిష్టంగా అమలు చేయడమే లక్ష్యంగా చేర్యాల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ ఏసిపి సదానందం తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు చేర్యాల పట్టణంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సదానందం పాల్గొని మాట్లాడుతూ ఈనెల11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఓటర్లలో భద్రత భావం కల్పించడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఫ్లాగ్ మార్చ్‌లో చేర్యాల సిఐ రమేష్, చేర్యాల ఎస్సై నవీన్, కొమురవెల్లి ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ అరాచకాలు

**-రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ దేవి రవీందర్**



మాట్లాడుతున్న దేవి రవీందర్

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** ఓటమి భయంతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ దేవి రవీందర్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని, ఎన్నికల్లో గెలువలేక ఆర్అండ్ఆర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ పెట్టిన కార్నర్ మీటింగ్‌కు ఆ పార్టీ నాయకులు తాగి వచ్చి గొడవ సృష్టించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అనుమతి తీసుకొని ఏర్పాటుచేసుకున్న మీటింగ్‌లోకి వచ్చారంటే, ఓడిపోతారనే భయంతో గొడవలు సృష్టించారన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీకి సంబంధంలేని వ్యక్తులను తీసుకువచ్చి గొడవలు సృష్టించడం సరైందికాదన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బచ్చలి మహిపాల్, కిరణ్‌కుమార్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, తోడేటి నర్సింలు, కృష్ణాగౌడ్, దేవి నర్సింలు, చిరబోయిన సాయిలు, గట్టు చంద్రం, తాడెం అనిల్, బాబు, రవీందర్, భాస్కర్ పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ జీవోను వెంటనే సవరించాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్**



మాట్లాడుతున్న సుంచు నరేందర్

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** ప్రాథమిక పాఠశాలల మనుగడకు అడ్డంకిగా మారిన రేషనలైజేషన్ జీవో 25ను సవరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్‌లో టిపిటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ జివో 25ను ఉపసంహరించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో పిఎస్ హెచ్ఎం పోస్టును, వ్యాయామ, కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించాలని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక పాఠశాలను అనుసంధానం చేస్తూ, పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను నియమించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జిల్లా కౌన్సిలర్ శంకర్, వివిధ మండలాల అధ్యక్షుడు నాగరాజు, సత్తయ్య, నర్సయ్య, గోబర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు వెంకటయ్య, యాదయ్య, భాస్కర్ పాల్గొన్నారు. ఫోటోరైటప్ 07. డిఎంను సత్కరిస్తున్న ఆర్ఎం రాజు

## మేడారం జాతర భక్తులకు సురక్షిత రవాణా

**హుస్నాబాద్ డిపో టీమ్‌కు ఆర్ఎం అభినందనలు**


డిఎంను సత్కరిస్తున్న ఆర్ఎం రాజు

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** జనవరి 26 నుంచి 31 వరకు నిర్వహించిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా హుస్నాబాద్ ఆర్టీసీ డిపో సిబ్బంది భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించి ప్రశంసలు అందుకున్నారు. డిపో మేనేజర్ వెంకన్న ఆధ్వర్యంలో హుస్నాబాద్ డిపో సిబ్బంది జాతరకు వెళ్లే భక్తులను హుస్నాబాద్ నుంచి మేడారంవరకు, అలాగే తిరిగి మేడారం నుంచి హుస్నాబాద్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయపాలనతో, భద్రతతో తరలించారు. జాతర రోజులంతా అదనపు బస్సుల ఏర్పాటుతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా భక్తుల ఆదరణ పొందారు. మేడారం జాతర విజయవంతంగా నిర్వహించడంలో హుస్నాబాద్ డిపో టీమ్ చేసిన సేవలను గుర్తించిన ప్రాంతీయ మేనేజర్ (ఆర్ఎం) రాజు శనివారం రోజున హుస్నాబాద్ డిపోను సందర్శించి స్వయంగా హుస్నాబాద్ డిపో మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలిపి సిబ్బందిని అభినందించారు. అనంతరం డిఎంకు మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు భూమి పూజ

**తొగుట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు శనివారం సర్పంచ్ పొగాల శోభ కొండల్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి(అమర్) చేతుల మీదుగా భూమి పూజ చేశారు. రూ.12లక్షలతో ఒక్కొక్క భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాలను తర్వగా పూర్తి చేసి అందుబాటులో తీసుకవస్తామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలేఖ, ఉప సర్పంచ్ బండారి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భరత్‌తేజ్, కాసర్ల యాదగిరి, రామస్వామి, యాదయ్య, పయ్యావుల శ్రీనివాస్, మహేష్, అఖిల్, అంగన్‌వాడీ టీచర్లు వసంత, మాధవి, అనిత తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలు రోజురోజుకూ హోరాహోరీగా మారుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్రస్థాయి పోటీ కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పార్టీ బలాన్ని చూపిస్తుండగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ప్రచారాన్ని ముందుండి నడిపిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. ప్రచారంలో భాగంగా ఇరునేతలు పరస్పరం తీవ్రమైన విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ రాజకీయ వేడిని పెంచుతున్న పరిస్థితుల్లో శనివారం పట్టణంలోని 16వవార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఎప్పుడూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలుచేసుకునే మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఒకే వేదిక వద్ద ఎదురెదురుగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కాసేపు రాజకీయ విమర్శలను పక్కనపెట్టి స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. అనంతరం పరస్పరం షేక్‌హ్యాండ్ ఇచ్చుకొని కుశలప్రశ్నలు చేసుకున్నారు. ఎన్నికల హీట్ మధ్య ఈ దృశ్యం అక్కడున్న కార్యకర్తలు, ప్రజలను ఆకట్టుకోగా ఇరు పార్టీల నాయకులు కొంచెం అత్యూత్సాహంతో ఇరువురి ముందే జై కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ నాయకులు, జై బిఆర్ఎస్ అంటూ బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేసుకున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగే సమయంలో, ప్రత్యర్థి పార్టీల నేతలు ఇలా సౌహార్దంగా కుసుకోవడం అరుదైన దృశ్యంగా మారింది. ఈ ఘటనను గమనించిన ప్రజలు, రాజకీయాల్లో పోటీ సహజమే అయినా పరస్పర గౌరవం అంతే ముఖ్యం అంటూ వ్యాఖ్యానించారు. తీవ్ర విమర్శల మధ్య నాయకులు స్నేహపూర్వకత ఉండవచ్చని ఈ సంఘటన స్పష్టంగా చాటింది. హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చోటుచేసుకున్న ఈ అనూహ్య రాజకీయ సౌహార్దం ప్రస్తుతం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

**విమర్శలు పక్కనపెట్టి షేక్‌హ్యాండ్ ఇచ్చుకున్న మంత్రి, మాజీ ఎమ్మెల్యే**


ఎన్నికల ప్రచారంలో షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటున్న మంత్రి, మాజీ ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

## పొన్నం ప్రభాకర్ మాయ మాటలు నమ్మకండి

**ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలు మంత్రి పొన్నం ప్రభాకర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 3,4,5,16 వార్డులలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతోపాటు ఇతర నాయకులపై కమిషన్లు, కేసులు నోటీసులు అంటూ వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ తన అవసరానికి తగ్గట్లు ప్రవర్తిస్తాడని, ఓట్లకు ముందు అందరిని దగ్గరికి తీసుకొని ప్రేమగా నటించి, అవసరం తీరాక హైదరాబాదులోనే మకాం వేసి ఈ ప్రాంత సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఓడిపోతామనే భయంతోనే మంత్రి బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా చేసిన వారిని పార్టీలోకి తీసుకొని బీఆర్ఎస్ అభ్యర్థులను భయపెడుతూ ప్రలోభాలకు గురి చేసే కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు.

## స్వామి వారిని దర్శించుకున్న అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు

**కొమురవెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామిని శనివారం రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు ఎం.భవానిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదం, శేషవస్త్రాలు అందించారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**వర్గల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యాసంవత్సరానికై 9వతరగతి, 11వ తరగతిలో ప్రవేశానికై శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్ తెలిపారు. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1008 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 727 మంది హాజరయ్యారని, 281 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. 9వ తరగతి ప్రవేశ పరీక్షకు 853 మంది దరఖాస్తు చేసుకోగా 502 మంది హాజరు కాగా 351 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. ప్రవేశ ఎంపిక పరీక్షల నిర్వహణకు 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సహకరించిన అధికారులకు, అధ్యాపకులకు ప్రిన్సిపల్ దాసి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని 4,5వ వార్డులలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ.10 లక్షల విలువైన సిసి రోడ్డు పనులను శనివారం సర్పంచ్ ఎలుముల మహేశ్వరీ దేవరాజు పంచాయతీ పాలకవర్గంలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. ఎంపి రఘునందన్‌రావు సహకారంతో పనులు ప్రారంభించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మద్దెల రాజయ్య, సదానందరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తోట అంజిరెడ్డి, కాస కిష్టయ్య, ధర్మారం మల్లయ్య పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం


జాతీయ సేవారత్న అవార్డులో డొనేషన్ సేవా సంస్థ సభ్యులు

## డొనేషన్ సేవా సంస్థకు జాతీయ సేవారత్న అవార్డు

**మర్కుక్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** డొనేషన్ (దూ ఫర్ నేషన్) సామాజిక సేవా సంస్థ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామస్తులు చేపడుతున్న నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ, నిరుపేద ఆడబిడ్డలకు పుస్తెలు, మట్టెల పంపిణీ, సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా తిరుపతిలో శ్రీపతి చారిటబుల్ ట్రస్టు వారు డొనేషన్ సంస్థ ఎర్రవల్లికి జాతీయ సేవారత్న అవార్డును అందజేశారు. ఈ అవార్డు రావడం డొనేషన్ సంస్థకు ఎంతో గర్వకారణమని సంస్థ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి తెలిపారు. సంస్థ ముఖ్య కార్యదర్శి చెన్‌రాజ్ పాండరి మాట్లాడుతూ మున్ముందు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని, డొనేషన్ సంస్థ ద్వారా చేసే కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గణేష్, కోశాధికారి అజీద్‌పాషా, సభ్యులు రాంమోహన్‌రెడ్డి, బిక్షపతి, 07జీజేఎల్8: విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**వర్గల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** మండల కేంద్రలోని మహాత్మ జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం లోక్ నేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గజ్వేల్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 378 మంది విద్యార్థినులకు ఆప్తమెట్రీ మహేష్ నాగపురి, అసిస్టెంట్ ఆప్తమెట్రీ ఎం.అంకిత, ఐ బ్యాంక్ టెక్నీషియన్ సంజీవ్, గజ్వేల్ కంటి ఆసుపత్రి సిబ్బంది స్వప్నలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు గడ్డం భాస్కర్‌రావు, వైస్ ప్రిన్సిపల్ గోవిందరావు, ఎస్ఆర్‌వో డాక్టర్ రాధారాణి, కళాశాల హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, అసిస్టెంట్ హెల్త్ సూపర్వైజర్ నందిని, ఏటిపి వర్జినిదేదీప్య, డిడబ్ల్యూ జయలక్ష్మి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే పుస్తకాలు రాయడం గొప్ప అలవాటు :

**ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

విద్యార్థి దశలోనే పుస్తకాలు రాయడం అనేది గొప్ప అలవాటని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థి పొట్టి వెంకటేష్ స్వయంగా రచించిన ఆధునిక కంప్యూటర్ వ్యవస్థలో వస్తున్న మార్పులకు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడూ కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవాళ్లను చాలా గొప్పగా చూసే వాళ్లని కానీ నేడు మారుతున్నకాలానికి అనుగుణంగా కేవలం కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మాత్రమే సరిపోదని అందులో మంచి జ్ఞానాన్ని సంపాదించాలన్నారు. ఆధునిక కంప్యూటర్ వ్యవస్థని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శాసిస్తుందని అందుకు అనుగుణంగా విజ్ఞానాన్ని సంపాదించాలని అప్పుడు మాత్రమే కంప్యూటర్ రంగంలో నిలబడగలుగుతామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గూగుల్, మైక్రోసాఫ్ట్‌లాంటి సంస్థలను భారతీయులే ముందు ఉండి నడిపించడం దేశానికే గర్వకారణం అన్నారు. పుస్తకాన్ని రచించిన ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థి వెంకటేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హరీష్‌రావు

# బిఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 90 శాతం వరకు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఒక్కశాతం అభివృద్ధి చేయలేదన్నారు. బిఆర్ఎస్‌కు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో కొందరు కాంగ్రెస్ నాయకులు ఓర్వలేనితనంతో బిఆర్ఎస్ నాయకులపై దాడికి దిగుతున్నారని, దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్అండ్ఆర్ కాలనీలకు బిఆర్ఎస్ ఇచ్చిన దానికంటే మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలన్నారు. రేవంత్‌రెడ్డికి ముంపు గ్రామాల ప్రజల బాధలు, సమస్యలు పట్టవని, ముఖ్యమంత్రి హోదాలో ఉండి సైతం ఆర్అండ్ఆర్ కాలనీలో ఒక్కసారి పర్యటించలేదన్నారు. కాంగ్రెస్ నాయకులకు డబ్బులను, మద్యాన్ని పంచడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తాగుబోతులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బ్లాక్‌మెయిల్ రాజకీయాలుచేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఆయన వెంట ఉమ్మడి మెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు

## బుట్టెంగారి మాధవరెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించాలి

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొనగం రాజేశంగౌడ్**

**బెజ్జంకి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు అడ్డంకిగా మారిన వ్యక్తికే ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడమేంటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొనగం రాజేశంగౌడ్ ప్రశ్నించారు. రెడ్డి జాగృతి నాయకుడు బుట్టెంగారి మాధవరెడ్డికి టికెట్ కేటాయించడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ బీసీ వ్యతిరేక వైఖరిని బహిర్గతం చేసుకుందని ఆయన ఆరోపించారు. శనివారం బెజ్జంకిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో నంబర్-09ను జారీ చేయగా, ఆ జీవోను రద్దు చేయించేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వ్యక్తి బుట్టెంగారి మాధవరెడ్డేనని గుర్తు చేశారు. బీసీల హక్కులను అడ్డుకున్న మాధవరెడ్డి వెనుక ఏ శక్తులు పనిచేశాయో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ స్థానానికి బుట్టెంగారి మాధవరెడ్డికి ఇచ్చిన బీఫామ్‌ను బీఆర్ఎస్ పార్టీ తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు ద్రోహం చేసిన మాధవరెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. గతంలో తాను కాంగ్రెస్ వ్యక్తి అని, సీఎం రేవంత్ రెడ్డి మనిషి అని బీఆర్ఎస్ నేతలే ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఫామ్ ఇవ్వడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. బీసీల హక్కులను కాలరాసిన వ్యక్తిని పార్టీలోకి ఆహ్వానించి బీఆర్ఎస్ అసలు రంగును బయటపెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బుట్టెంగారి మాధవరెడ్డిని వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బీఆర్ఎస్‌యేనని ప్రజల్లో ప్రకటించి, ఎన్నికల్లో ఆయనను చిత్తుగా ఓడించి బీసీల సత్తా ఏంటో చూపిస్తామని రాజేశంగౌడ్ హెచ్చరించారు.

## దుబ్బతండా యూత్ అధ్యక్షుడిగా రాహుల్ నాయక్

**అక్కన్నపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం దుబ్బతండా గ్రామ యూత్ అధ్యక్షుడిగా గుగులోత్ రాహుల్ నాయక్‌ను శనివారం గ్రామస్తులు, పెద్దలు, యువకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతను సంఘటితం చేసి గ్రామానికి మేలు చేసే కార్యక్రమాలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు బిక్షపతి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు నెలలుగా నిర్వహించిన బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ సర్టిఫికెట్ కోర్స్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు, సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానంపై యువతి, యువకులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కళాశాలలో విద్యార్థులకు కోర్సును నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలపై పూర్తి అవగాహన ఏర్పడడమే కాకుండా, అందిస్తున్న సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మండల ఎంపీడీవో రామగిరి రమేష్, కోర్సు కన్వీనర్ డాక్టర్ చంద్రమోళి, సహాయ కన్వీనర్లు శ్రీనివాస్, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అనాథలైన పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత

**అక్కన్నపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం పంతులు తండాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నాడు తల్లి బస్సు ప్రమాదంలో మృతిచెందగా, తాజాగా తండ్రి కరంటోతు రాజు (45) కూడా మృతిచెందడంతో ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. ఈ నేపథ్యంలో, పంతులు తండా గ్రామంలోని తారాచంద్ తండలోని సేవాలాల్ మహారాజ్ యూత్ అసోసియేషన్ సభ్యులు శనివారం రోజున అనాథలైన పిల్లలకు రూ 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పిల్లలను ఆదుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో గ్రామం సురక్షితం : సిఐ

**కొండపాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** పిసి కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామాల్లో నేరాల సంఖ్యను తగ్గించవచ్చునని తొగుట సిఐ లతిఫ్ అన్నారు. శనివారం తిమ్మారెడ్డిపల్లిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం గురించి కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి సర్పంచ్ కొయ్యడ వెంకటేశం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 10 మంది పోలీసులతో సమానమన్నారు. దొపిడీలు, దొంగతనాలు జరగకుండా సిసి కెమెరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేయవచ్చునని తెలిపారు. సిఐ కోరిన వెంటనే స్పందించి సర్పంచ్ 3 సిసి కెమెరాలను, వార్డు సభ్యులు, గ్రామస్తులు కలిసి స్వచ్ఛందగా రూ॥ లక్షపై చిలుకు రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అనంతరం సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను పసిగట్టడం తోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతయన్నారు. రెండు మూడు రోజుల్లో సిసి కెమెరాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేయనున్నట్లు అయన తెలిపారు. సిసి కెమెరాల పనితీరును పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని అయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి గురికాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలి

**కొండపాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** విద్యార్థులు వత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయడానికి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి సూచించారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుండి పరీక్షలు రాయబోయే ఇంటర్మీడియట్ విద్యార్థులు వత్తిడికి గురికాకుండా ఎలా ఉండాలో వివరించారు. పరీక్షలు మారో 17 రోజులు మాత్రమే ఉన్నాయని వాటిని ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. ప్రతి రోజు ఉదయమే నిద్రలేచి సబ్జెక్టలన్నింటి చదువుకోవాలని సూచించారు. రోజువారి షెడ్యూల్డ్‌ను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం చదువుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు పరీక్షల భయంతో వత్తిడికి అందోళనకు గురి కాకుడదన్నారు. వత్తిడికి అందోళనకు గురైన విద్యార్థులు ప్రభుత్వ ఇచ్చిన టెలిమానస్ 14416, 18008914416 నెంబర్లలో సంప్రదిస్తే మానసిక వికాస నిపుణులు సలహాలను సూచనలను ఇచ్చి మనోధైర్యాన్ని కల్పిస్తారని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన రాష్ట్రపతి అబ్దుల్ కలామ్, ఐఎస్ కృష్ణతేజ, జెడి లక్ష్మినారాయణల గురించి వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మర్కుక్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సుధీర్ తెలిపారు. ఈ సమయంలో 11 కెవి దామరకుంట ఫీడర్‌కు సంబంధించిన గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు. సాయంత్రం 5 గంటల తర్వాత తిరిగి త్రీఫేజ్ కరెంట్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.

## పూలే విగ్రహ ధ్వంసానికి యత్నించినవారిని అరెస్ట్ చేయాలి

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** తొలితరం సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామంలో జ్యోతిరావుపూలే విగ్రహాన్ని మతోన్మాద శక్తులు దాడిచేసి కాళ్ళతో తన్ని అవమానించడం సిగ్గుచేటన్నారు. ఛత్రపతి శివాజీమహారాజ్ చరిత్రను సమాజానికి చాటిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని కొనియాడారు. అలాంటి వ్యక్తి విగ్రహ ధ్వంసానికి యత్నించిన దుండగులపై ప్రభుత్వం రాజద్రోహం కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## 108 వాహనంలో సుఖ ప్రసవం

**కొండపాక, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన గర్భిణీ సుజాత శనివారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా సమాచారం అందుకున్న కుకునూరుపల్లి 108 సిబ్బంది పైలెట్ వంశీ, ఈఎంటి లక్ష్మణ్‌లు హుటహుటిన గ్రామానికి చేరుకున్నారు. 108 వాహనంలో ఆమెను గజ్వేల్ జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలోనే ఈఎంటి ఆమెకు సుఖప్రసవం చేశారు. అనంతరం తల్లిబిడ్డల చికిత్స కోసం దగ్గరలోని తీగుల్ పిహెచ్‌సికి తరలించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.



మర్దిలో రొమ్ము క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్‌శిబిరం ప్రారంభం

**కల్హేర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మర్దిలో తెలంగాణ ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్ సహకారంతో అమలు చేస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం ప్రారంభించారు. వందలాది మంది మహిళలు చేరుకుని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రారంభ దశలో రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందుకుంటే పూర్తిగా వ్యాధి నయం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ స్క్రీనింగ్ వాహనాలు గ్రామాలకు పంపి రొమ్ము క్యాన్సర్‌కు పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు, సర్పంచ్ యెన్నం విజయలక్ష్మి, సిడిసి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్ది గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చాల్కిలో 12 సిసి కెమెరాల ఏర్పాటు



చాల్కిలో సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న డిఎస్‌పి సైదా నాయక్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాల్కి గ్రామంలో ఏర్పాటు చేసిన 12 సిసి కెమెరాలను శనివారం డిఎస్‌పి సైదా నాయక్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ దోమ సుజిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సైదానాయక్ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సిసికెమెరాలు ఉంటే నేరాలు అదుపులో ఉంటాయని, నేరస్థులను పట్టుకుని కేసునుఛేదించడం సులభతరం అవతుందన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



అశోక్‌నగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ కాలనీ వినాయక ఆలయం పరిధిలో కొనసాగుతున్న సిసిరోడ్డు పనులను శనివారం కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ కాలనీలోఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, కాలనీ వాసులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. కనుకుంట పోలీస్ ఠాణావద్ద ఉన్న ప్రీతి హాస్పిటల్ వద్ద మొన్నవేసిన ఓపెన్ డ్రైన్‌వల్ల రోడ్డు అస్థవ్యస్తంగా మారిందని, సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనందున వెంటనే పనులను ప్రారంబించేందుకు చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో నాయకులు శేషరెడ్డి, కలీమ్, చారరి, పాండురంగ చారరి, సాంభశివరావు, నిషాద్, శ్రీనివాస్, రాజు, శ్యామ్ పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ



విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందచేస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ తుకారాం ప్రత్యేకంగా తయారు చేయించిన గుర్తింపు కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తుకారాం మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరకాల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన సౌకర్యం కొనసాగుతోందన్నారు. ప్రత్యేక ల్యాబ్ మెటీరియల్స్‌తో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. డిజిటల్ తరగతులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విద్యార్థులకు చూపిస్తున్నామని, వార్షికపరీక్షలను పురస్కరించుకుని ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయని, యోగ, ధ్యానం చేయిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఐడి కార్డులను గణితశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ దత్తు ప్రత్యేక డిజైన్ చేశారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్‌రావు, రవీందర్, నరసింహారెడ్డి, శివకుమార్, స్రవంతి, శంకర్, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్లా తండాలో కంటి వైద్య శిబిరం

**కల్హేర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జమ్లా తండాలో సర్పంచ్ గోవింద్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తండావాసులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈసందర్బంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ గోవింద్‌నాయక్ కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు కృషిచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండు మోహన్, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ పరిధిలోని బిడిఎల్, ఎల్ఐజి కాలనీల్లో చేపట్టనున్న సీవరేజ్ లైన్ పనులు, బకెట్ క్లీనింగ్ పనుల నిర్మాణానికి రూ.81 లక్షలు మంజూరు కాగా శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. బాంబే కాలనీలో కొనసాగుతున్న రోడ్డు పనులను కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి పరిశీలించారు. కాలనీవాసులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బిడిఎల్ కాలనీలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్

**జహీరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 12న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ సూచించారు. శనివారం రామచంద్రాపురంలోని బిహెచ్‌ఈఎల్ ఏఐటియుసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సమ్మెను పురస్కరించుకుని బిహెచ్‌ఈఎల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్డివి కృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో యండి యూసుఫ్ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు, కార్పొరేటర్లకు వరంలా తెచ్చిన 4 లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు చట్టం, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పేరు మార్చి విబిజి రాంజీగా నామకరణం చేసే పథకానికి నిధుల కోత విధించిందని మండిపడ్డారు. ఎల్ఐసిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను వెంటనే విరమించుకోవాలని హితువు పలికారు. దేశవ్యాప్తంగా ఉన్న 40 కోట్ల అసంఘటిత కార్మికులు కుటుంబాలు చితికిపోయేలా, కార్పొరేట్ కంపెనీలు బాగుపడేలా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం తగదని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఉన్నా అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోందని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సురెన్స్‌లాంటి సౌకర్యాలను అమలు చేయడం లేదని విమర్శించారు. సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యావసాయ కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎంఏ రెహమాన్, జిల్లా కార్యదర్శి బి వెంకటరాజ్యం, బిహెచ్‌ఈఎల్ వర్కర్స్ యూనియన్ చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర్ బాబు, సతీస, యాదిరెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, సురేష్ కుమార్, విజయ్, ఎమ్మెల్యే శ్రీనివాస్,ప్రవీణ్, రమణా రెడ్డి, మూర్తి, ఆర్.లక్ష్మి, శివశంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండి యూసుఫ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మండలం పంచగమ గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో వర్షాధార పంటల అభివృద్ధి పథకంపై రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పట్లోళ్ళ సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి, కంది, పెసర వంటి పంటల సాగుతో రైతులకు లాభాలు పెరుగుతాయని, నాణ్య విత్తనాలు, ఎరువులు ఉపయోగించాలని సూచించారు. ఈ పథకం ద్వారా భూసారం కాపాడుకుని, అంతర్పంటలు వేసుకోవడం వల్ల దిగుబడి పెరిగి, ఆదాయం పెరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పత్తి, కంది, పెసర పంటలు సాగు లాభాలు ఎక్కు! అంతర్పంటలు, బోదె పద్ధతి తేమ రక్షణకు ఉపయోగం రైతులారా, ప్రభుత్వ పథకాలు పూర్తి ఉపయోగించుకోవలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్లోళ్ల విఠల్ రెడ్డి మాజీ సర్పంచ్ బి వెంకట రెడ్డి పంచగామ గ్రామ సర్పంచ్ మరియు వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మా లక్ష్యం.. ఆదరించి ఓటేయండి

### మూడో వార్డు బిజెపి అభ్యర్థి మమత చంద్రశేఖర్



ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి మమత చంద్రశేఖర్

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** అభివృద్ధి లక్ష్యమని తనకు ఓటేయండని 3వ వార్డు బీజేపీ అభ్యర్థి మమత చంద్రశేఖర్ అన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి ఆశీస్సులతో 3వ వార్డులో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మమతా చంద్రశేఖర్ ఉత్సాహభరితంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయ్ కుమార్ సెట్‌కార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కాళ్లలోని ఇంటింట కలియ తిరుగుతూ అభివృద్ధి తోనే సాధ్యమని తమకు ఆదరించి ఒక అవకాశం ఇవ్వండి అని ఓటర్లను కోరుతున్నారు. మూడో వార్డును అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని, ఈ ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి మమ్మల్ని ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం-అభివృద్ధి చేసుకుందాం

### -మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఆయా వార్డుల నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుని మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని 26వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎం మహేష్‌ను భారీ మెజార్టీలో మున్సిపల్‌కు పంపాలని వార్డు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ, టిపిసిసి మీడియా కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌసొద్దిన్, నాయకులు చిన్నా, యువరాజ్, రాజు, నగేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్



కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న 8వ వార్డు అభ్యర్థి నగేష్ షెట్కార్

## నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ప్రగతి సాధిద్దాం

### 8వ వార్డ్ అభ్యర్థి నగేష్ షెట్కార్

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తాను ముందుకు నడిపిస్తానని 8వ వార్డు అభ్యర్థి, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ 08, 11, 15 వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రజల మధ్యకు వెళ్లి, ప్రతి గడపను తట్టుతూ ప్రచారం కొనసాగించారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధే ప్రధాన అజెండా అని తెలిపారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు రషీద్, ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మాజీ ఎంపీటీసీ మూతజ్,మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి వార్డ్ సభ్యులు అస్మా పర్వీన్ అసిఫ్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి చేసుకోండి..

## 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో అభ్యరులను గెలిపించుకొని అభివృద్ధి చేసుకోండని కాంగ్రెస్ నేత సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మఠం శైలజ ఆనంద్ తరపున అనుచరులతో కలిసి ప్రచారం చేశారు. నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 3వ వార్డు నుండి మఠం శైలజఆనంద్, నాలుగో వార్డ్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్‌లను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ షెట్కార్, మఠం ఆనంద్,దారం శంకర్,భూమయ్య, రామచంద్ర సార్, సత్యనారాయణ,శెట్టి శంకర్, వాసవి శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఓ ఛాన్స్ ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

### 3వ వార్డ్ అభ్యర్థి మఠం శైలజ ఆనంద్

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మున్సిపల్ 3వ వార్డును ఎంపీ సురేష్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారంతో అన్ని రంగాల అభివృద్ధి చేస్తానని తనకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని, కాంగ్రెస్ అభ్యర్థి మఠం శైలజ ఆనంద్ ఆనంద్ ఓటర్లను వేడుకున్నారు. ఆయన వార్డుల్లో తన అనుచరులతో వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యల కోసం కృషి చేస్తానని తెలిపారు. చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. వార్డుల్లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం చేస్తానని ఆయన అభ్యర్థించారు. అధికారంలో తమ ప్రభుత్వం ఉందని మరిన్ని నిధులు తెచ్చి మూడో వార్డును అన్ని రంగాల్లో ప్రజలకు చేరువయ్యేలా అభివృద్ధి చేస్తానన్నారు. ఎల్లవేళల అందుబాటులో ఉంటానని ఓటర్లతో వేడుకుంటున్నారు.

# పాలకుల అలసత్వమా.. అధికారుల నిర్లక్ష్యమా..?

### మరమ్మతుల పేరులతో...పక్క ఉరి పాఠశాల విద్యార్థుల తరలింపు..

**పుల్కల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** విద్యాభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించిన చందంగా విద్యవ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ అభాసపాలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుల్కల్ మండలంలోని విట్టల్‌నాయక్ తండాలో ఉన్న పాఠశాలలో ముగ్గురు పిల్లలు చదువుతున్నారు. ఆ పాఠశాలకు సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా మన ఊరు మన బడిలో నిధులు లక్ష 30,000 మంజూరయ్యాయి. గ్రామంలోని ఒక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పనులను చేస్తానంటూ ముందుకు వచ్చాడు. పాఠశాలలో పనులు ప్రారంభి, విద్యుత్‌పైపులు ఏర్పాటు చేశారు. అందులోనే సంపు తోవించి వదిలేశాడు. ఉన్న పాఠశాల ఉపయోగం లేకుండా పూర్తిగా పాడై పోయింది. విద్యార్థులకు కూర్చోవడానికి వీలులేకుండా ఉండడంతో ఆ ముగ్గురు విద్యార్థులకు ఏమి చేసేదిలేక ఉన్న ఉపాధ్యాయుడు పక్కనే ఉన్న లక్ష్మీ సాగర్ పాఠశాలలో తీసుకెళ్లి అక్కడే ఆ విద్యార్థులతో కలిపి విద్యాబోధన చేస్తున్నాడు. పాఠశాల విట్టల్ నాయక్ తండాలో కొనసాగించవలసిందిగా తండావాసులు పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదు. తమ తండా నుంచి లక్ష్మీ సాగర్‌కి రెండుకిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తండా పాఠశాలను బాగుచేయాలని కోరుతున్నారు. పాఠశాలలో చేసిన విద్యుత్ వైరింగ్ సంపునకు 46 వేల రూపాయలు అధికారులు చెల్లించినట్లు సమాచారం.



పాఠశాల ముందు పోసిన మట్టికుప్ప

**మండల విద్యాధికారి వివరణ....**

ఎఫ్ఆర్ఎస్ తండాకు చేరుకొని అక్కడ ఎఫ్ ఆర్ఎస్ వేసుకొని తిరిగి లక్ష్మీసాగర్ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. అంతేకాకుండా విట్టల్‌నాయక్ తండాలో ఉన్న భవనం శిథిలావస్థలో ఉండడంతో ఇక్కడ విద్యను బోధించలేకపోతున్నా మని తెలిపారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని శాంతనగర్‌లో 36, 37వ వార్డులలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఆచరణ సాధ్యం కాని హామీలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. బిఆర్ఎస్ హయంలో జహీరాబాద్ మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రూ. 25 కోట్లు విడుదల చేయకుండా ప్రజలను దగా చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లతో గుణపాఠం చెప్పాలని, బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీలో మున్సిపల్ తలుపులు తట్టేలా ఆశీర్వదించాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో డిసిసిబి మాజీ చైర్మన్ మల్కాపురం శివకుమార్,ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, 36, 37వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థులు ముత్యాల శివకుమార్, మైపాల్, నాయకులు జి విజయ్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఉజ్వల్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి పట్టణంలోని 14వ వార్డులో పార్టీ అభ్యర్థి గౌని రాజ్‌కుమార్ తరఫున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఉజ్వల్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు మున్సిపల్ మెట్లు ఎక్కేలా ఓట్లతో ఆశీర్వదించాలని ఉజ్వల్‌రెడ్డి ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, అసెంబ్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కాశీనాథ్, రవి, పవన్, ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు సర్పంచ్ శ్రీకారం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీనివాస్‌రావుపాటిల్ భూమి పూజ నిర్వహించి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్‌రావు పాటిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సూచనల మేరకు గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాల నుంచి బిటిరోడ్డు వరకు, 3వ వార్డులో, ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో సిసి రోడ్డు పనులను నిర్మిస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అదికారులు పాల్గొన్నారు.

## తల్లిపిల్లలకు పౌష్టికాహారం అందించాలి : సూపర్‌వైజర్



అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సూపర్‌వైజర్ నిహారిక

**టేక్మాల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని ఎల్లుపేట సెక్టార్ సూపర్‌వైజర్ నిహారిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే తల్లి, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్న రోహిత్ జన్మదిన వేడుక నిర్వహించి తల్లిదండ్రులను అనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ఇందులో అంగన్‌వాడి టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థిని బలపరచండి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నారాయణఖేడ్ మున్సిపల్‌లో ఒకటో వార్డ్ అభ్యర్థిగా బస్వపురం లక్ష్మివిట్టల్‌ను గెలిపించాలని సిపిఐ జిల్లా సహ కార్యదర్శి ఎన్.ఆనంద్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది. ఎర్ర జెండా పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తరుణంలో మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బసవపురం లక్ష్మి విటల్‌కు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి బసవపురం లక్ష్మి విట్టల్ సిపిఐ నాయకులు చిరంజీవి అశోక్ సతీష్ లక్ష్మణ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మనసూర్పూర్‌ను అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మనసూర్పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం 8వ వార్డు మన్సూరపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగరాజు కారు గుర్తుకు ఓటు వేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన ఘనత ఏమీ లేదని, విద్యా, వైద్యం అన్ని రంగాల్లో తెలంగాణ ప్రభుత్వ వచ్చిన తర్వాత కేసీఆర్ ఆయంలోని అభివృద్ధి జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నారాయణఖేడ్ పట్టణాన్ని సుందరంగా మార్చానన్నారు. నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం వారు నాగరాజు మా గ్రామానికి చెందినవాడు ఆయనకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి మీకు కానుకగా ఇస్తామని తెలిపారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి